GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 11 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : సెప్టెంబర్-11-2024 | పేజీలు : 3

## హుస్సేన్ సాగర్‌లో విగ్రహాల నిమజ్జనం

**హైకోర్టు కీలక ఆదేశాలు..!**




**టీ మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్ :** హుస్సేన్ సాగర్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం హైకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని స్పష్టం చేసింది. మట్టి, ఏకో ఫ్రెండ్లీ విగ్రహాలను మాత్రమే నిమజ్జనం చేయాలని క్లారిటీ ఇచ్చింది. పీవోపీ విగ్రహాలను కృత్రిమ నీటికుంటలోనే నిమజ్జనం చేయాలని చెప్పింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల్లో పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఆదేశించింది.గత రెండేళ్లల్లో హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారని పిటిషనర్ వేణుమాధవ్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిమజ్జనం ట్యాంక్‌బండ్‌పై భారీ క్రేన్లు నిలుపుతున్నారంటూ పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. ఆయా భారీ క్రేన్లతో ట్యాంక్‌బండ్‌కు ముప్పు ఉందని పిటిషనర్ వేణుమాధవ్ పేర్కొన్నారు. అయితే, కోర్టు ధిక్కరణ పిటిషన్ ఇంత ఆలస్యంగా ఎందుకు వేశారని పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 2021 నాటి మార్గదర్శకాలను పాటించాలని హైకోర్టు మరోసారి ఆదేశాలు జారీ చేసింది. పీవోపీ విగ్రహాలను సహజ జలవనరుల్లో నిమజ్జనం చేయొద్దని హైకోర్టు ఆదేశాలిచ్చింది.

# యంగెస్ట్ స్టేట్ మాదే...

# భవిష్యత్ మాదే




- తెలంగాణ మరింత పురోభివృద్ధి సాధించేలా సహాయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**టీ మీడియా, సెప్టెంబర్ 10, హైదరాబాద్ :**
దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ అని.. తమ రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని చెప్పారు. దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు.తెలంగాణ మరింత పురోభివృద్ధి సాధించేలా రాష్ట్రానికి తగినంత సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు సవాలుగా మారిన రుణ భారాన్ని తగ్గించేందుకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని, రుణాలను రీ స్ట్రక్చర్ చేసే అవకాశం కల్పించాలని లేదా అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ పణగరియా అధ్యక్షతన, సభ్యులు అజయ్ నారాయణ్ ఝా, అనీ మాథ్యూస్, డాక్టర్ మనోజ్ పండా, డాక్టర్ సౌమ్యా కాంతి ఘోష్ సమక్షంలో జ్యోతీబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రస్తుత పరిస్థితులను వివరించి రాష్ట్ర అభిమతాన్ని ముఖ్యమంత్రి వారి ముందుంచారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50% కి పెంచండి. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్ మీ ముందుకు వస్తోంది. ఈ విషయంలో సానుకూలంగా స్పందించండి.దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నాం. దేశంలోనే వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం మాది. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుంది.బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ, రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలూ ఉన్నాయి.గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుంది. రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే ఆ ప్రభావం రాష్ట్ర పురోగతిపై చూపే ప్రమాదం ఉంది.దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యానికి మేం సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది మా లక్ష్యం.భారత్‌ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తెలంగాణ తరఫున మా వంతు బాధ్యతను నేరవేరుస్తాం. ఫిస్కల్ ఫెడరలిజం బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నాం. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి 16వ ఆర్థిక సంఘం సిఫారసులు ఉపయోగపడతాయని మేం విశ్వసిస్తున్నాం.రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వండి.. లేదా తమకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని సీఎం కోరారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామని, ఈ డిమాండ్ ను నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకారిస్తామని అన్నారు. తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని నమ్ముతున్నామన్నారు.

# కేంద్రం తీసుకుంటున్నది ఎక్కువ.. ఇచ్చేది తక్కువ




- తెలంగాణ ఉద్యమానికి అసమానతలే కారణం
- ఇప్పటికైనా కళ్లు తెరవండి
- కేంద్ర అర్థిక సంఘానికి ఉప ముఖ్యమంత్రి భట్టి అభ్యర్థన

**టీ మీడియా, సెప్టెంబర్ 10, హైదరాబాద్ :**
పన్నుల నుంచి మాకు వచ్చే ఆదాయం వాటాను 41% నుంచి 50% పెంచాలని ఆర్థిక సంఘం బృందాన్ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం బృందం ఛైర్మన్ అరవింద్ పనగఢియా నేతృత్వంలో నేడు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, , మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 6.85 లక్షల కోటప్ప పైగా రుణంతో తెలంగాణ సతమతం అవుతున్నదని ఆర్థిక సంఘం దృష్టికి ఆయన తెచ్చారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సెస్ లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కోరారు.

### తీసుకునేది ఎక్కువ..ఇచ్చేది తక్కువ

రాష్ట్రాల నుంచి అధికంగా పన్ను వసూల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే విషయంలో మాత్రం కనికరించడం లేదన్నారు భట్టి. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని గుర్తు చేశారు. వాటా పెరిగినట్లయితే . సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని భట్టి పేర్కొన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదు అన్ని రాష్ట్రాలకు సంబంధించినదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రిక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని తెలిపారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం పెద్ద అంతరం ఉందని గణాంకాలతో వివరించారు. ఇలాంటి అసమానతలు మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చరిత్రను ప్రస్తావించారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

### రైతు భరోసా రాష్టానికి జీవన రేఖ

రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని అంటూ తెలంగాణలో ఈ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు భట్టి. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించు కోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాయ న్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రయోజిత పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నది. ఆదికంగా వేగంగా అడుగులు వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని అర్థిక సంఘానికి విన్నవించారు భట్టి.

## 16న ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 3లో..

## సుప్రీంకోర్టు ఆదేశించినా

# వెనక్కి తగ్గని డాక్టర్లు..!

**డిమాండ్లు నెరవేర్చే వరకు విధుల్లోకి విముఖత.**




**టీ మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ:** వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసులో విధులను బహిష్కరించిన జూనియర్ డాక్టర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5గంటల్లోగా విధుల్లో చేరాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, డిమాండ్లు నెరవేర్చే వరకు విధుల్లో చేరబోమని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. నేటి సాయంత్రంలోగా విధుల్లో చేరాలని.. ఆ తర్వాత ఎలాంటి ప్రతికూల చర్యలు తీసుకోబోమని కోర్టు నిరసన తెలుపుతున్న రెసిడెంట్ వైద్యుల సోమవారం తెలిపింది.తిరిగి విధుల్లో చేరితే నిరసన తెలిపిన వైద్యులపై ఎలాంటి శిక్షార్షమైన చర్యలు, బదిలీలు చేపట్టబోమని బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అయితే, డిమాండ్ల నెరవేర్చకపోతే సమ్మె కొనసాగిస్తామని ఆందోళన చేపడుతున్న వైద్యుల్లో ఒకరు తెలిపారు. కోల్‌కతా పోలీస్ కమీషనర్, హెల్త్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌ను సాయంత్రం 5 గంటల్లోగా తొలగించామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని.. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో మహిళా పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేహం లభ్యమైన కొద్ది గంటలకే జూనియర్ డాక్టర్లు ఆగస్టు 9న తమ సమ్మెకు దిగిన విషయం తెలిసిందే.మరో వైపు ఆర్థిక అవకతవకల కేసులో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ ప్రత్యేక కోర్టు మంగళవారం ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. సెక్యూరిటీ గార్డు అఫ్సర్ అలీతో పాటు ఇద్దరు సహచరులు, కాంట్రాక్టర్ వెండర్ బిప్లబ్ సిన్హా, సుమన్ హజ్రాలకు కోర్టు ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. అవసరమైతే మళ్లీ కస్టడీని కోరుతామని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఆర్‌జీ కర్ ఎంసీహెచ్‌లో వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు వ్యతిరేకంగా నిరసనల మధ్య ఆర్థిక అవకతవకల ఆరోపణలపై సందీప్ ఘోష్‌ను సీబీఐ ఈ నెల 2న అరెస్టు చేసింది. 3న కోర్టులో హాజరుపరుచగా ఎనిమిది రోజుల సీబీఐ కస్టడీకి పంపింది.

# మణిపూర్‌లో మళ్లీ కర్ఫ్యూ

## ఇంటర్నెట్ సేవలు బంద్



**టీ మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. కుకీ-మైతేయి వర్గాల మధ్య ఘర్షణలతో గతేడాది అట్టుడికిన ఈశాన్య రాష్ట్రంలో మళ్లీ అగ్గి రాజుకుంది. రాకెట్, డ్రోన్ బాంబు దాడులతో ఈసారి మరింత హైటెన్షన్ నెలకొంది. తాజా ఘర్షణల్లో సుమారు 11 మంది ప్రాణాలు కోల్పోయారు. సోమవారం కూడా మణిపూర్‌లో పలు ప్రాంతాల్లో నిరసనలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పలు జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. శాంతి భద్రతల దృష్ట్యా తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూ విధిస్తున్నట్లు జిల్లా యంత్రాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఐదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిషేధించింది . అయితే, కర్ఫ్యూ

ఈ

దాడుల్లో 11 మంది

మరణించారు. ఈ నేపథ్యంలో డ్రోన్, క్షిపణి దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. సోమవారం ఇంఫాల్‌లోని రాజ్‌భవన్ ఎదుట పెద్ద సంఖ్యలో బైఠాయించారు. హింసాత్మక ఘటనలు పెరుగడంతో రాష్ట్రంలో మోహరించిన కేంద్ర బలగాలు శాంతిని పునరుద్ధరించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర అదనపు బలగాలను వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర భద్రతా సలహాదారుని

సమయంలో అత్యవసర సేవలకు మినహాయింపులు ఇచ్చారు.మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. జాతుల మధ్య పోరాటానికి డ్రోన్లు, క్షిపణులను వినియోగిస్తున్నారు. ఇటీవల జరిగిన

విద్యాసంస్థలను సెప్టెంబర్ 9, 10న మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. స్కూల్ యూనిఫారం ధరించిన విద్యార్థులు గవర్నర్‌ను కలిసి తమ నిరసన తెలిపేందుకు పట్టుబట్టారు.రాష్ట్రంలో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీగా

తొలగించాలని, యూనిఫైడ్ కమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రుణమాఫీని పక్కదారి పట్టించేందుకే హైడ్రా

• ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



బీజేపీ వనపర్తి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో సభ్యత్వ ఇన్చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం పాల్గొని ఈ సమావేశంలో ముఖ్యఅతిథి జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయించాలని గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా వనపర్తి అసెంబ్లీలో 63,000 మంది బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేశారని ప్రతి ఓటరు కూడా బీజేపీ ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండేలా బూత్ లెవెల్, శక్తి కేంద్రం ఆ పై స్థాయి నాయకులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు వెళ్ళే సత్తా రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డికి ఉందో లేదో తెలియజేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. హైడ్రా విషయంలో బీజేపీ పార్టీ స్పష్టమైన నిర్ణయంతో ఉన్నదని ఆకాశ హార్మ్యాలు, కాలేజీలు, ఫామ్ హౌజులు నిర్మించుకున్న బడా బాబుల పైన తీసుకున్న చర్యలను బీజేపీ స్వాగతిస్తుందని కెసిఆర్ ప్రభుత్వంలో కూడా మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమ నిర్మాణాలని తెల్చి ఒకటి అర కూల్చివేసి కెసిఆర్ కుటుంబీకులను కలిసి సెటిల్మెంట్ చేసుకుంటే కూల్చివేతలు ఆగిపోయాయని,విమర్శించారు. సమావేశంలో పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ,సబిరెడ్డి వెంకట్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం, అక్కల రామన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కదిరె మధు, బి కుమారస్వామి, ఏ సీతారాములు, సుమిత్రమ్మ, కార్యదర్శులు ఎం చెన్నయ్య, కే శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము , పెద్దిరాజు, మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా, రాజశేఖర్ గౌడ్, రవి నాయక్, రాఘవేందర్ గౌడ్, గంధం ప్రవీణ్ , మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన, పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ విక్రమ్, మండల అధ్యక్షులు కావలి తిరుపతయ్య, బుచ్చిబాబు గౌడ్, అజయ్ గౌడ్, విష్ణువర్ధన్, నారాయణ, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## రజకుల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

• ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో:**



రజకుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రజకుల సమస్యల పరిష్కారాన్ని తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్బంగా ఆయన మొదటగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వనపర్తి బస్టాండ్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు కావలసిన దోబీ గట్ల ఏర్పాటు, సంఘ భవనాల నిర్మాణం ఇతరత్రా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రజకులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కిచ్చారెడ్డి, వెంకటయ్య, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, రజక సంఘం సభ్యులు జీజే శ్రీనివాసులు, సత్యాశీల రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ నక్క రాములు భాష నాయక్ సత్యం సాగర్, విభూది నారాయణ, శరవంద శ్యాం కుమార్, వినోద్ గౌడ్ కూరగాయల రవి షఫీ చుక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జనం ఏర్పాటులో అధికారులు విఫలం

**టీ మీడియా, సెప్టెంబర్ 10 , వనపర్తి బ్యూరో :**





వినాయక చవితి సందర్భంగా 7 వ నిలబెట్టిన వినాయకులు మూడవరోజు సోమవారం వినాయక నిమజ్జనంలో ఎలాంటి సదుపాయాలు కల్పించని పోలీసు, మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇక్కడ ఏదైనా ప్రమాదాలు జరుగుతే ఎవరు బాధ్యులు. ఇలా ఎప్పుడు జరగలేదు. ప్రతి సంవత్సరం ఏర్పాట్లు చేసే మున్సిపాలిటీ ఈ సంవత్సరం ఎలాంటి ఏర్పాటు చేయలేదని ప్రజలు అంటున్నారు. నిండుకుండలా ఉన్న నల్లచెరువులో ఆడవారు చిన్న పిల్లలు భయం భయంగా నిమజ్జనం చేస్తున్నారు. కనీసం లైట్లు గాని మున్సిపాలిటీ సిబ్బంది గాని ఎవ్వరు లేకుండా వినాయకుడి నిమజ్జనం జరుగుతున్న నల్లచెరువు . ఎప్పుడూ అవినీతి పైన దృష్టి పెట్టి బల్దియా ప్రజల సౌకర్యాల పైన వారి అవసరాలు తీర్చకుండా పన్నులు వసూలు చేయడమే తప్ప, వసూలు చేసిన పన్నులు తినడమే తప్ప ప్రజలకు సేవ చేయడం లేదు అని భక్తులంతా తిట్టుకుంటూ పోతున్నారు. ఇంత దరిద్రమైన మున్సిపాలిటీ, మున్సిపాలిటీ పాలక పక్షం ఎక్కడా లేదని ప్రజలు తిట్టుకుంటూ వెళ్తున్నారు. వచ్చే ఐదు రోజులు, తొమ్మిది రోజుల నిమజ్జనంలో నైన మున్సిపాలిటీ అధికారులు చెరువుల దగ్గర చేస్తారో లేదో చూడాలి.



## రాష్ట్రస్థాయి అవార్డ్ గ్రహీతకు సన్మానం

**టీ మీడియా, సెప్టెంబర్ 10,వనపర్తి బ్యూరో :**

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఇటీవల అవార్డ్ ను అందుకున్న పలుస శంకర్ గౌడ్ ను పెద్దగూడెం మండలం కంచిరావుపల్లి జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో అవార్డ్ ను అందుకున్న ఏకైక వ్యక్తి శంకర్ గౌడ్ అని, మూడు దశాబ్దాలకు పైగా విద్యాశాఖకు ఆయన చేస్తున్న సేవలు అమూల్యమైనవని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయుల నారాయణరెడ్డి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, రాజు,శ్రీనివాస్ గౌడ్, రాజేష్,అనురాధ, బైరోజు చంద్ర శేఖర్, భాస్కర్, శేఖర్, సాయిరేణు, కృష్ణవేణి, ఫాతిమా,శైలజ,కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ

• బిఆర్ఎస్ ఆధ్వర్యములో ఘనంగా నివాళులు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్బంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమళ్ల.అశోక్ మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వీరవనిత ఐలమ్మ అని తెలంగాణ రాష్ట్ర అవశ్యకత గుర్తెరిగి తెగువ చూపి ప్రజలను చైతన్యం చేసి ఉద్యమం నిర్మించిన వనిత ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్, గంధం.పరంజ్యోతి, గంధం.విజయ్, దేవర్ల.నరసింహ, నాగేంద్రమ్,ఇన్వర్టర్. పాషా, చిట్యాల. రాము,అనిల్,నయ్యూమ్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మకు నివాళులు

**టీ మీడియా,సెప్టెంబర్ 10,పెద్దపల్లి :**



చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా,పందిళ్ళ గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా యూత్ అధ్యక్షులు దర్ముల రవి,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఇల్లందుల రమేష్ గౌడ్, దబ్బేట శ్రీకాంత్,రామ్మూర్తి, శ్రీనివాస్,హరీష్,భూమేష్, హరీష్,రాజు,నవీన్, చంద్రయ్య,అనిల్, దేవేందర్,కోమల్ రెడ్డి, అన్వర్,సమ్మయ్య,రమేష్, సురేష్,రజకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం, చిమనగుంటపల్లి గ్రామ రైతు సమితి అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గోపాల్ రెడ్డి పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, మాధవరెడ్డి, నాగవరం నరేష్, శ్రీనివాసపురం నరసింహ, చిట్యాల రాము టిఆర్ఎస్ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం పెద్దమందడి, మండలం మోజర్ల, గ్రామంలో, బిఆర్ఎస్ యువ నాయకులు అభిజిత్ చారి తండ్రి బాలకృష్ణ చారికి కాలికి ఆపరేషన్ అయినా క్రమంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ దయాకర్, మండల పార్టీ అధ్యక్షులు వేణు, యాదవ్ గట్టు, సతీష్, తిరుపతయ్య, మల్లక్ సురేష్, యాదిరెడ్డి, బ్రహ్మంచారి, జితేంద్ర చారి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.35,20,లక్షలు

• ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, మహానంది:**



మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ. 35,20,076 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. మంగళవారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 49 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ. 35,20,076 లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ. 34,11,230 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ. 92,438 వేలు గోసంరక్షణ ద్వారా రూ. 16,408 వేలు,వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎస్ శశి కుమార్, ఆలయ ఏఈవోలు ఓ వెంకటేశ్వరుడు,మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరినాథ్, శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు,బాలాజీ సేవా సమితి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## దాతలు ముందుకు రావాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, మహానంది:**




వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని టిడిపి నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు విజయవాడలోని వరద బాధితుల కోసం టిడిపి నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి బిజెపి నాయకుడు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మాబు,మధు, ఇర్ఫాన్, బ్రహ్మం,మునాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన కులాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

• నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సంఘం తరపున ఆహ్వానము మేరకు వెళ్లి మొదటి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె గొప్పతనాన్ని కీర్తించి, వనపర్తి లో బీసి నాయకుల విగ్రహాలు పెట్టడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని అదే అగ్రకుల నాయకుల విగ్రహాలు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకొని ఘనంగా ఉత్సవాలు చేస్తున్నారు. కానీ బీసీ నాయకులు విగ్రహాలు ఎక్కడో పారవేసి వాటికి సరైన రక్షణ లేకుండా చేస్తున్నారు. దానిలో భాగంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని సంవత్సర కాలంగా ప్రారంభించకుండా , రాజకీయాలుగా విడిపోయి వాదులాడుకుంటున్నారు తప్ప ప్రారంభం చేయకుండా ఉంటే ఎలా అని బీసీ సంఘాల నాయకులు వాపోతున్నారు. అందుకే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటం ముందుకు తీసుకెళ్తుందని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సతీష్ యాదవ్ తో పాటు కొత్త గొల్ల శంకర్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య గంధం సుమన్, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• డాక్టర్ వెంకట్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, మహానంది:**




ప్రస్తుతం వర్షాకాలం,వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం వాతావరణంలో మార్పుల ఫలితంగా, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తినే ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన, నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆ నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది, ఉష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పీహెచ్ సీలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు కబడిన వెంటనే డాక్టరును సంప్రదించి తగు వైద్యం పొందాలని ప్రజలను కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ఇంటింటికి తిరిగి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై అవగాహన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మహిళా సంఘాల బలోపేతానికి పెద్దపీట

• ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేసిందని రానున్న రోజుల్లో మహిళా సంఘాలన్ని ఆర్థిక అభివృద్ధి సాధిస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం గోపాల్పేట మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 49 మంది షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నేడు పాఠశాల, వసతి గృహాల విద్యార్థులకు యూనిఫాంలను కుట్టించి ఇచ్చే ప్రక్రియను వారికి అప్పగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశీలారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగ శేషు యాదవ్,యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీరు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కేతపల్లి వెంకటయ్య, బ్యాదరీ శాంతయ్య, మేస్త్రి శివ,రవి నాయక్, బంగారయ్య,శ్రీశైలం తెలుగు బాలయ్య, శ్రీరాములు వెంకటేష్, వెంకట్ రెడ్డి,అబ్దుల్లా, వెంకటస్వామి, కరుణాకర్, గోవర్ధన్ రెడ్డి, దిరుమల్లు, ఎల్లయ్య, శంకరయ్య,వేమారెడ్డి, చరణ్, వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీవరద బాధితులకు సహాయ నిధి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, , వనపర్తి బ్యూరో :**



ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వనపర్తి ఆర్టీసీ డిపో వద్ద వరద భాధితుల సహాయ నిధి వసూలు చేయడం జరిగింది. మొత్తం నగదు రూపంలో 3900 రాగా ఏ కృష్ణయ్య ఫోన్ పే కి 800/- వచ్చాయి. మొత్తం వనపర్తి డిపో వద్ద 4700/- కార్మకులు నిధి ఇచ్చారు. వసులైన నిధిని రాష్ట్ర కేంద్రానికి పంపించడం జరిగినది. స్పందించి ఇచ్చిన వారికి, నగదు రూపంలో లేక ఇవ్వలేక పోయిన వారికి అందరికి ఎస్డబ్ల్యూఎఫ్ డిపో కమిటి తరుపున ధన్యవాదములు తెలిపారు. కాంపెయిన్ లో ఎస్డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య, డిపో సహాయ కార్యదర్శి బోడ కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి సి నాగేశ్వర్, ఎస్డబ్ల్యూఎఫ్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య అనేది ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలు

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



ప్రపంచ ఆత్మహత్యా నిరోధక దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ సందేశం ఇస్తూ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ ఆత్మహత్యలు నివారించదగినవని, ఎలాంటి సమస్య అయినా పరిష్కరించుకుని మానసిక దృఢత్వం కలిగి ఉండాలని, ఆత్మహత్య వలన కలిగే అపారమైన బాధ కళంకం పై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కలిగించడానికి ప్రత్యేకంగా రూపొందించడం జరిగింది. ఆత్మహత్య అనేది ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలు, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏడు లక్షల కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ప్రతి ఆత్మహత్య సుదూర సామాజిక భావోద్వేగా ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుంది. దీనివలన వారి కుటుంబాలను కాక సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. 2024-26 ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం యొక్క త్రైవార్షిక థీమ్ ఏమనగా సంభాషణ ప్రారంభించు అనే పిలుపుతో ఆత్మహత్యపై కథనాన్ని మార్చడం. దీనివలన బహిరంగ సంభాషణల ద్వారా ఆత్మహత్యలను నివారించడానికి ఉపయోగపడుతుంది. ఈ బహిరంగ సంభాషణను ప్రారంభించడం ద్వారా అవగాహన పెంచుకోవచ్చు అడ్డంకులను విచ్ఛిన్నం చేయవచ్చు ఆత్మహత్య నివారణకు సమాజ మద్దతు కూడా సృష్టించవచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ సమస్యపై దృష్టి పెట్టడం, ఆత్మ తెలుగు తగ్గించడం, ప్రజలలో అవగాహన పెంచడం ద్వారా ఆత్మహత్యలను నివారించవచ్చని తెలియజేయడం జరిగింది.

## నివాళులు అర్పించిన మాజీ మంత్రుల

• నిరంజన్ రెడ్డి హరీశ్వర్ రావు, గంగుల.కమలాకర్, శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, సెప్టెంబర్ 10,వనపర్తి బ్యూరో :**



మాజీ మంత్రి చర్లకొల. లక్ష్మరెడ్డి సతీమణి శ్వేతా అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రులు ఆమె పార్థివదేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి అంత్యక్రియలలో రాష్ట్ర మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, హరీశ్వర్ రావు,గంగుల. కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్.శ్వేతా లక్ష్మరెడ్డిని కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె నా సహచర న్యాయవాది బాల్ రెడ్డి కూతురు కావడం వనపర్తి వాస్తవ్యులు కావడం వారి కుటుంబంతో నాకు వ్యక్తిగతంగా సాన్నిహిత్యం ఉందని అదేవిధంగా ఉద్యమ సహచరుడు మాజీ మంత్రి లక్ష్మరెడ్డికి ఆమె లేకపోవడం తీరని లోటని అన్నారు. ఏది ఏమైనా శ్వేతా రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని, లక్ష్మరెడ్డికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని మనస్ఫూర్తిగా కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అశ్రునయనాలతో ఆమెకు తుది వీడ్కోలు పలికారు.

## ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తితో ముందుకు

• నీలం మధు ముదిరాజ్

**టీ మీడియా ,సెప్టెంబర్ 10, పటాన్చెరు:**



నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలోతెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని తాను సైతం ముందుకు వెళ్తున్నానని తెలిపారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆధారభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజి సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణ రెడ్డి,పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ,మురళీ,వెంకటేశ్, సత్యా నారాయణ,బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని యుద్ధం..



## బెజవాడలో సాధారణ పరిస్థితులు.

**టీ మీడియా, సెప్టెంబర్ 10,విజయవాడ:**ఎప్పుడూ పడని వర్షపాతం%ా% ఎన్నడూ చూడని వరుణ బీభత్సంతో వరదవాడగా మారిన విజయవాడ%ా% దాదాపుగా సాధారణ స్థితికొచ్చింది. మొన్నటివరకు కనపడని రోడ్లు, భవనాలు%ా%ఇప్పుడు శుభ్రంగా మెరుస్తున్నాయి. మోటార్ సైకిళ్లు రయ్యన తిరుగుతున్నాయి. మనుషులు సైతం ఎలాంటి భయం లేకుండా బయటకొచ్చే పరిస్థితులొచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంధ సేవకులు%ా% ఇలా ఎందరో 10 రోజులు పాటు సమయం చూసుకోకుండా పనిచేశారు. బెజవాడను యథాస్థితికి తెచ్చేందుకు మూడు షిఫ్టుల్లో కష్టపడ్డారు. ఫలితంగా బెజవాడ ఊపిరి పీల్చుకుంటోంది. సీఎం చంద్రబాబు నాయుడు సైతం వరదపై అలుపెరగని పోరాటం చేశారు. 10 రోజలపాటు విజయవాడ కలెక్టరేట్‌లోనే బస చేశారు. ప్రతిరోజూ వరద ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలతో మమేకయ్యారు.. వారిలో భరోసా నింపారు.ముమ్మర సహాయక చర్యలతో.. 90 శాతం నగరం యాథాస్థితికొచ్చింది. విద్యుత్ పునరుద్ధరణ పనులు 95 శాతం పూర్తయ్యాయి. బుడమేరు ముంపు ప్రాంతాల్లో ఇప్పటిదాగా 30వేల 545 ఇళు,, దుకాణాలను శుభ్రం చేశారు. 66 వార్డు సచివాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ వంద శాతం పూర్తవగా%ా% ముంపు ప్రాంతాల్లోని 90 శాతం ప్రధాన రహదారుల్ని పునరుద్ధరించి వినియోగంలోనికి తెచ్చారు. 421 కిలోమీటర్ల మేర డ్రైన్లలో చెత్త తొలగించారు. లోతట్టు ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లు, సెల్లార్‌లోని నీటిని మోటార్లతో వెళ్లగొట్టి నగరాన్ని నార్మల్ సిచ్యువేషన్‌కి తీసుకొచ్చారు. దీంతో ప్రతి కష్టపడిన ప్రతిఒక్కరిని అభినందించారు సీఎం చంద్రబాబు.విజయవాడ కోలుకోవడంతో.. కాకినాడ జిల్లాపై ఫోకస్ పెట్టారు చంద్రబాబు. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఏలేరు ప్రాజెక్టు విజృంభిస్తుండటంతో%ా% పదుల సంఖ్యలో గ్రామాలు మునిగాయి. పలుచోట్ల కాల్వలకు గండ్లు పడటంతో%ా% వందలాది ఎకరాలు నీట మునిగాయి. 10 సంఖ్యలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినా%ా% వాటిని వరద ముట్టుముట్టింది. దీంతో ఆ ప్రాంతాల్లో పర్యటించేందుకు రెడీ అయ్యారు చంద్రబాబు.మొత్తంగా%ా% వరదల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు చంద్రబాబు.. వరదల నుంచి కోలుకున్న తర్వాత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది.

# గణపతి నవరాత్రి మహోత్సవాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, పెద్ద దోర్నాల:**



దోర్నాల గణేష్ నగర్ లో సేవా సమితి ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని గత నాలుగు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు విఘ్నేశ్వర సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం లడ్డు పాట వేలం పాట పెద్దదోర్నాల్లో పురవీధుల్లో భారీగా ఊరేగింపు అనంతరం విమగ్నం కార్యక్రమం జరుగుతుందని విఘ్నేశ్వర స్వామి కమిటీ సభ్యులు తెలియజేశారు. వారు మాట్లాడుతూ.గణపతి నవరాత్రి మహోత్సవాలు దోర్నాల్లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వాడవాడలా వెలసిన గణనాథుడి విగ్రహాల వద్ద జైజై గణేశా.. జయములివ్వు బొజ్జగణేశా అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ ఆకృతుల్లో కొలువైన వినాయక విగ్రహాలకు రోజుకొక విశేష అలంకరణలు చేస్తూ తనివితీరా సేవిస్తున్నారు. ఎక్కడ చూసినా భక్తిభావం వెల్లివిరిసేలా ఏకదం తుడి సేవలో భక్తులు ఆధ్యాత్మికానందం పొందుతున్నారు. మంగళవారం. పలుచోట్ల ఏర్పాటు చేసిన లంబోదరుడి విగ్రహాలను కనుల పండువగా ఊరేగించి శ్రీశైలం, పలు కాలువలు, చెరువుల్లో నిమజ్జనం నిర్వహిస్తున్నారు.. దాతల సహాయ సహకారంతో క్రమం తప్పకుండా గణేష్ మహోత్సవాలు నిర్వహించి భక్తుల మన్ననలు పొందుతున్నారు. గణపతి, దీపాల గణపతి అలంకరణ తో రోజుకో రూపంలో దర్శనం ఇస్తుండటంతో భక్తులు తన్మయం?పొందుతున్నారు. వినాయకుని దర్శించు కున్న భక్తులకు నిర్వాహకులు రోజుకో రకం తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కె.వి చిన్న పండు. రవిశంకర్. సన్నీ. మాధవ్. చెన్నారెడ్డి. లక్ష్మణ్. నాగేశ్వరరావు. కోటి. రాయల్ గణేష్. భక్తులు విడివిడిగా పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు రాళ్లకత్వ గ్రామంలో ఏడి సర్వేలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 10 , జిన్నారం:**



మండలం సోలక్పల్లి రెవెన్యూ రాళ్లకత్వ గ్రామ శివారులో సర్వే నంబర్ 286లో రైతులకు ఇచ్చినటువంటి అసైన్ భూముల్లో కొంతమంది మైనింగ్ యూనిట్ల పర్మిషన్ తీసుకొచ్చి పనులు కొనసాగిస్తున్నారు. మైనింగ్ అధికారులు పర్మిషన్ ఇచ్చిన స్థలంలో మొండికుంట రాళ్లకత్వ గ్రామం పెద్ద చెరువుకు కాలువ ప్రభుత్వం చే నిర్వహించబడిన చెక్ డ్యామ్ ముఖ్యంగా గతంలో హరిజనులకు అంటే దళితులకు కేటాయించిన ఇండ్ల స్థలంలో దళితులు అసైన్ భూముల్లో పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కాలువలను చెరువులను కుడిపి వేస్తున్నారని రైతులు మత్స్యకారి కుటుంబాలు తీవ్రంగా మండిపడ్డారు. గతంలో నెలకొల్పిన ప్రస్తుతం కొనసాగుతున్న వారి బ్లాస్టింగ్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో క్రషర్లకు అనుమతులు ఇచ్చారని తెలుసుకున్న గ్రామ ప్రజలు సంబంధిత అధికారులకు గ్రామస్థాయి మండల రెవెన్యూ ఏడి ఇరిగేషన్ డి ఆర్ డి ఓ కలెక్టర్ సంబంధిత అధికారులకు చెరువుకుంటల పైన పూర్తి నివేదకను సమర్పించినప్పటికీ,పలు పత్రిక లలో కథనాల అనంతరం నూతన కంకర క్రషర్ క్వారీల పై వాస్తవ సమాచారాన్ని ఇవ్వాలని స్టేట్ మైన్స్ ఆఫ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు మైనింగ్ ఏడి సంగారెడ్డి డిడి నిజాంబాద్ రెవెన్యూ అధికారులు విచ్చేసి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన స్థలాన్ని సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామస్తులు చుట్టుపక్కల ఉన్న చెరువులను కుంటలను కాలువలను పంట పొలాలను గురించిన నష్టాల గురించి ఉన్నతాధికారులకు రిపోర్ట్ ఇవ్వాలని విచ్చేసిన అధికారులకు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివానగర్, రాళ్లకత్వ, దాదిగూడ, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## సాగర్‌కు పెరిగిన వరద.. అన్ని గేట్లు ఎత్తివేత

**టీ మీడియా, సెప్టెంబర్ 10,నల్లగొండ :**




నాగార్జున సాగర్‌కు వదర పోటెత్తోంది. నేడు (మంగళవారం) సాయంత్రం ప్రాజెక్టు అన్ని 24 గేట్లను ఎత్తి వేశారు. ప్రస్తుతం సాగర్ కు 2,50,629 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అదే స్థాయిలో కిందకు విడిచిపెడుతున్నారు.

నిండుకుండలా...

సాగర్ నిండుకుండలా కనిపిస్తోంది. సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం నీటి మట్టం 589.4 అడుగులకు చేరుకుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 312 టీఎంసీలకు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 310.25 టీఎంసీలకు చేరుకుంది.

## గంజాయి ముఠా కాల్పుల కలకలం.

**టీ మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్:**



రాజేంద్రనగర్ లో కాల్పుల కలకలం రేపింది. పోలీసులపై గంజాయి ముఠా కాల్పులు జరపడంతో ప్రజలు భయంతో పరుగులు పెట్టారు. గంజాయి ముఠాను పట్టుకునేందుకు పోలీసులు కూడా వారిపై కాల్పులు జరిపారు. పోలీసులపై ఎదురు కాల్పులు జరుపుతూ గంజాయి ముఠా అక్కడి నుంచి పారిపోయారు. గంజాయి ముఠాను పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గంజాయిపై ఉక్కు పాదం మోపిన పోలీసులు పక్కా సమాచారంతో రాజేంద్ర నగర్ కు వెళ్లారు. అయితే పోలీసులను చూసిన గంజాయి ముఠా అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో ముఠాను ఆపేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. పోలీసుల కాల్పులకు గంజాయి ముఠా పోలీసులపై ఎదురుదాడికి దిగి.. పోలీసుల కళ్లుగప్పి పరార్ అయ్యింది.ముఠా సభ్యులను పట్టుకునేందుకు పోలీసుల పరుగులు పెట్టారు. ఎట్టకేలకు గంజాయి ముఠాను అదుపులో తీసుకున్నారు. పరుగులు పెట్టిన గంజాయి ముఠాను పట్టుకునేందుకు పోలీసులు కాల్పులు జరపడంతో అక్కడి భయానక వాతావరణం చోటుచేసుకుంది.

# సింగరేణికి భారీ నష్టం

- **వర్షాల ప్రభావంతో తగ్గిన ఉత్పత్తి**

**టీ మీడియా, సెప్టెంబర్ 10, హైదరాబాద్ :**



మణుగూరు, భూపాలపల్లి : ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం సింగరేణిపై పడింది. మణుగూరులో ఉన్న నాలుగు గనుల్లో, అలాగే భూపాలపల్లి జిల్లాలో ఉన్న రెండు గనుల్లో ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. గనుల్లోకి నీరు ప్రవేశించినప్పుడు ఒక రెండు మూడు గంటలు బొగ్గు తవ్వకాలు నిలిపి వేస్తారు. నీరు తగ్గిన తర్వాత బొగ్గు తవ్వకాలు ప్రారంభిస్తారు. దీంతో బొగ్గు ఉత్పత్తి రవాణా తగ్గిపోతుంది. మణుగూరు ప్రాంత గనుల్లో ఈ నెల ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు 2,45,420 మెట్రిక్ టన్నులు కాగా, 1,18,590 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయింది. అంటే 48 శాతం ఉత్పత్తి జరిగినట్లు అధికారులు వెల్లడించిన లెక్కలు చెబుతున్నాయి. భూపాలపల్లి జిల్లాలో వారం రోజులపాటు 31,200 మెట్రిక్ టన్నులు కాగా 9,400 మెట్రిక్ టన్నులు సాధించిన్నట్లు తెలిపారు. అంటే 30 శాతం ఉత్పత్తి అయింది.

**మణుగూరులో**

మణుగూరు ప్రాంతంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి9వ తేదీ వరకు నాలుగు గనుల నుంచి 2,45,420 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. అయితే ఈ వారంలో అత్యధిక వర్షం పడింది. మణుగూరు ప్రాంతంలో 231 మిమీ వర్షపాతం నమోదైంది. దీంతో ఉత్పత్తికి ఆటంకం కలిగింది. ఈ వారంలో 1,18,590 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది.

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో**

గత రెండు రోజులుగా కురిసిన వర్షాల ప్రభావం సింగరేణి బొగ్గు గనులపై పడింది. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ఓపెన్ కాస్ట్ 2, 3 ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి తగ్గినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. వారం రోజుల ఉత్పత్తి, రవాణా వివరాలు వెల్లడించారు. వర్షాలకు సోమవారంతోపాటు రోజులు బొగ్గు తవ్వకాలు నిలిచిపోయాయి. ఓసీ -2 లక్ష్యం 31,200 మెట్రిక్ టన్నులు కాగా 9,400 మెట్రిక్ టన్నులు సాధించిన్నట్లు, ఓసీ -3 లక్ష్యం 36,000 మెట్రిక్ టన్నులు కాగా 7,000 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి సాధించిన్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ వారం 86,088 మెట్రిక్ టన్నులు రవాణా లక్ష్యం కాగా 33,209 మెట్రిక్ టన్నులు రవాణా జరిగినట్లు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**టీ మీడియా సెప్టెంబర్ 10 పటాన్చెరు**



నియోజకవర్గం జిన్నారం మండలం వావిలాల గ్రామంలోచాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆధారభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వావిలాల రజక సంఘం మరియు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ రవీందర్ పి సతీష్ ముదిరాజ్ కర్ణాకర్ గౌడ్ చాకలి బాలయ్య ,చంద్రశేఖర్ జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ,లక్ష్మణ్ మండల అధ్యక్షులు యాదగిరి అధ్యక్షులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## జ్ఞానానికి ప్రతీకలు గురువులు

- **జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజు**

**టీ మీడియా, సెప్టెంబర్ 10,వనపర్తి బ్యూరో :**



తమ పాఠ్య బోధనతో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జ్ఞాన ప్రతీకలు గురువులని జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు.రాష్ట్ర స్థాయి ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా అవార్డును అందుకున్న పలుస శంకర్ గౌడ్ మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని చిత్త శుద్ధితో నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాశాఖకు సమున్నతమైన సేవలందిస్తున్న ఉపాధ్యాయులు జిల్లాలో ఎంతోమంది ఉన్నారని అన్నారు.ఆ కోవలో పలుస శంకర్ గౌడ్ అక్షరదీక్ష, నైతిక విలువల విద్య, చదువుల మేళ వంటి వైవిధ్యమైన కార్యక్రమాలతో పిల్లలలో చదువు పట్ల ఆసక్తిని కలిగిస్తున్నారని వివరించారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలతో పాటు మూడు దశాబ్దాలకు పైగా విద్యాశాఖకు అందిస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారం లభించడం అభినందనీయం అన్నారు.డిఇఓ శంకర్ గౌడ్ ను శాలువా పూలమాలతో సత్కరించారు.ఈనాటి కార్యక్రమంలో ఎఎంఓ మహానంది,డిసీఈబి సెక్రటరీ యస్.చంద్ర శేఖర్,శ్రీపాద,ఖదీర్, రేడియంట్ స్కూల్ అధినేత డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్,నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి పూజ కార్యక్రమం

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి ఆర్టీసీ డిపోలో గణేష్ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా, అంగరంగ వైభవంగా వినాయకుని ఉత్సవాలో భాగంగా నేడు 4వ రోజు గణనాధుని దగ్గర ఉద్యోగులు ప్రత్యేక పూజలో పాల్గొని వినాయకుడిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిపో కళాకారులచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చాలా ఉత్సాహంగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, మెకానికల్ ఫోర్ మెన్ దేవేందర్,టీఐ కృష్ణయ్య భజన కళాకారులు ఏ కృష్ణయ్య, జె వి స్వామి, రేమద్దుల గ్రామం భజన మండలి వారు వెంకటస్వామి, కండక్టర్ రాములు, హనుమంతు, సాయిరెడ్డి, బ్రహ్మచారి, వసంతం, నారాయణ తదితరులు పాల్గొని గణేష్ ఇద్దరం దగ్గర భజన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాములు, ఏడిసి ఎంఎన్ రావు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 10,ఎండపల్లి:**



మండలం రజక సంఘం ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నస్పూరి మల్లేశం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నస్పూరి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. 1919 లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపూర్ గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు జన్మించిన దని తన చిన్నతనం నుంచే పోరాట స్ఫూర్తి ఉండేదనిఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోకముడిచే వారని, ఆ కాలంలో అమే ఆశయమే ఆశగా శ్వాసించింది తన సాహసంతోనే సహవాసం చేసిందన్నారు . పేద ప్రజల భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగె పోరులో మమేకమైంది. భూమిలేకపోతే జిందగీ లేదని రక్తతర్పణం చేసిన బందగి దారిలో నడిచింది. పోరుదారిలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది,'బాంచెన్ నీ కాల్మొక్తా' అన్న జనం చేత బందూకు చేతబట్టించింది. వెట్టిచాకిరీ చేసేవారు అలగా జనం కాదు, సహస్రవృత్తులు చేసే సకలజనం అని చాటి చెప్పింది ఆ మహా వీర వనిత చాలకి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమం లోఅధ్యక్షుడు నస్పూరి మల్లేశంఉపాధ్యక్షులు , కాల్వ శంకరయ్యకార్యదర్శి , కలకోట పోచయ్యప్రధాన కార్యదర్శి.వర్దవెల్లి తిరుపతి,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 16న ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్ :** ఈ నెల 16వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. అదే రోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్టానంతో రేవంత్ చర్చించే అవకాశం ఉంది.కేబినెట్ విస్తరణకు సంబంధించి చాలా రోజులుగా ఏఐసీసీ కసరత్తు చేస్తున్నప్పటికీ, సామాజిక సమీకరణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడుతూ వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 16వ తేదీన మరోసారి సీఎం ఢిల్లీ వెళ్లి పార్టీ అగ్ర నాయకత్వంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ఇప్పటికే 27 మంది పేర్లతో ఓ జాబితా సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## మోడల్ సోలార్ విలేజ్‌గా కొండారెడ్డిపల్లి

### సీఎం రేవంత్ ఆదేశాలతో ఇంటింటి సర్వే

**టీ మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్ :**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంతూరు కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా చేయుటకు అధికారులు ప్రక్రియ ప్రారంభించారు.టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులు.. మంగళవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి, ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు తెలిపారు.కొండారెడ్డిపల్లిలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగదారులు, 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తం 1451 వినియోగదారులు ఉన్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు మంగళవారం నుంచి ఇంటింటి సర్వే చేయడం ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్ తయారు చేసి, ఇతర ప్రక్రియలను ప్రారంభించనున్నారు.

## ఓటీటీలను నియంత్రించేందుకు ప్రత్యేక సంస్థ

**తెచ్చేలా ఆదేశించండి :సుప్రీంకోర్టులో పిటిషన్..**




**టీ మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ:** ఓటీటీ , ఇతర ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించేందుకు స్వయంప్రతిపత్తి సంస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. కంటెంట్‌ను పర్యవేక్షించేందుకు, నియంత్రించడానికి స్వయంప్రతిపత్త సంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ పిటిషనర్లు కోరారు. పిల్‌లో నెట్‌ఫ్లిక్స్ వెబ్‌సిరీస్ 'ఐసీ 814: ది కాందహార్ హైజాక్' గురించి ప్రస్తావించారు. అయితే, ఈ వెబ్ సిరీస్‌పై పెద్ద ఎత్తున వివాదం చెలరగేడంతో పాటు నిషేధించాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలోనే న్యాయవాదులు శశాంక్ శేఖర్ ఝా, అపూర్వ అర్హతియ పిటిషన్లు దాఖలు చేశారు.అసలైన కిడ్నాపర్ల తీవ్రవాద చర్యను తక్కువ చేసి, వారిని కీర్తించేందుకు ఇదో అసహ్యకరమైన ప్రయత్నమని.. 814 దుర్ఘటనను హాస్యాస్పదమైన కథనంగా మార్చడంతో పాటు ఉగ్రవాద క్రూరత్వాన్ని కప్పిపుచ్చి హిందూ సమాజాన్ని పరువు తీయడమే లక్ష్యంగా ఉగ్రవాద ఎజెండాను ప్రోత్సహించే ప్రయత్నం చేశారని పిటిషన్‌లో ఆరోపించారు. ఇది సినిమాటోగ్రాఫి చట్టం ప్రకారం సినిమాల పబ్లిక్ ఎగ్జిబిషన్‌ను నియంత్రించే బాధ్యతను అప్పగించిన చట్టబద్ధమైన ఫిల్మ్ సర్టిఫికేషన్ బాడీ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఇప్పటికే ఉనికిలో ఉన్నాయని.. సినిమాటోగ్రాఫ్ చట్టం బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించబడే వాణిజ్య చిత్రాలకు కఠినమైన ధ్రువీకరణ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.అయితే, ఓటీటీ కంటెంట్‌ని పర్యవేక్షించేందుకు, నియంత్రణకు అలాంటి సంస్థలు అందుబాటులో లేవని తెలిపారు. స్వీయ నియంత్రణ పాటించేలా మార్గదర్శకాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, కుటుంబ ఆరోగ్య శాఖ, మహిళా శిశు అభివృద్ధి, రక్షణ మంత్రిత్వ శాఖ, టెలికం రెగ్యులేటరి అథారిటీ ఆఫ్ ఇండియాలను పార్టీలుగా పిటిషన్‌లో చేర్చారు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో వీడియోలను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి 'సెంట్రల్ బోర్డ్ ఫర్ రెగ్యులేషన్ అండ్ మానిటరింగ్ ఆఫ్ ఆన్‌లైన్ వీడియో కంటెంట్' అనే స్వయంప్రతిపత్త సంస్థ, బోర్డును ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది.

టీ మీడియా జర్నలిజం విభాగం
మీరు ఉత్తమ జర్నలిస్ట్‌గా తయారవ్వాలి అనుకొన్నరా....
ఇంకెందుకు వెంటనే సంప్రదించండి
టీ మీడియా జర్నలిజం శిక్షణ కేంద్రం
ఈ సెల్ 8919710365 కి జర్నలిజం అని మెసేజ్ చేయండి చాలు
నోట్ : ఎటువంటి ఉచిత సేవలు లేవు
- సమాచారం సేకరణ
- వార్తా రచన
- న్యూస్ ఎడిటింగ్
- మీడియాలో మార్కెటింగ్
- న్యూస్ ఫోటో ఎడిటింగ్
GSTIN:36FDKPS1308P1ZX
T MEDIA టీ-మీడియా సామాజికం... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook